అరుహు లైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాము.సబ్-కలెక్టర్-మహేష్ కుమార్.-

. .రాజమహేంద్రవరం,సెప్టెంబరు-30:ప్రభుత్వ పదాకాలు అర్హత కలిగి వారందరికీ పదాకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు.సోమవారం స్థానిక సబ్-కలెక్టర్ కార్యాలయంలో "స్పందన"కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి విజ్ఞపనలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పదాకాలు అర్హత కలిగినవారందరికి అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.సాధారణ పింఛన్లు కొరకు 60 సం"రాలు పూర్తి చేసుకున్నవారు అర్హులని అన్నారు.వికలాంగుల పించన్లు కొరకు దరఖాస్తు దారులు సదరన్ డాక్టర్లు మంజరి చేసిన ధ్రువీకరణ పత్రం కూడా జత చేయవలసి ఉంటుందని అన్నారు.

.రాజమహేంద్రవరం గాంధీపురం కు చెందిన ఎమ్ డి.రుహనీమా సొంత ఇల్లు లేదని ఇల్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.గోకవరం మండల తంటికొండ గ్రామానికి చెందిన ఎమ్.రమేష్(వికలాంగులు)ఇల్లు లేదని ఇల్లు తో పాటు వికలాంగు పింఛను కూడా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.గోకవరం మండలం ఠాకూరు పాలెం నకు చెందిన ఈరేటి రాంబాబు దొర మా గ్రామంలో కుల ధ్రువీకరణ పత్రం కొరకు దరఖాస్తులు చేసుకున్నామని ఇప్పించాలని కోరారు.కోరుకొండ మండలం గాడల గ్రామానికి చెందిన మేకల చిన్న గ్రామంలో చాలాకాలంగా పెంకిటింట్లు లో నివాసం వుంటున్నామని ఆ స్థలం నకు పట్ట లేదని పట్ట ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు.నగరంలో సిమ్మెటర్ పేటకు చెందిన వి.రత్న కుమారి కొత్త రేషన్ కార్డు ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు.కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ-జి.సోములు,ఏవో-కె.భిమారావు,ఏఎస్ ఓ-భిమాశంకర్,డాక్టర్ పి.కోమలి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.